ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 6: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్) కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 20వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 27వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అరుంధతీయ బంధు సేవా మండలి అధ్యక్షుడు మృతి

సికింద్రాబాద్, జనవరి 6: అరుంధతీయ బంధు సేవా మండలి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ నర్సింగ్ రావు(82) కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. ఆదివారం అస్వస్థతకు గురై మరణించినట్లు కుటుంబీకులు చెప్పారు. నాలుగు దశాబ్దాల నుంచి మాదిగల హక్కులు, అభివృద్ధి, మనుగడ కోసం పని చేస్తున్నారు. ఆదాయ పన్ను శాఖలో అధికారిగా పని చేసి పదవీ విరమణ పొందారు. అప్పటి నుంచి పేదల కోసం చిత్తశుద్ధితో పని చేస్తూ సౌమ్యులుగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన మరణం పట్ల దళిత, ప్రజా సంఘాలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. మేడిబావిలోని ఆయన నివాసంలో నర్సింగ్‌రావు మృతదేహంపై పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. కేపీ నర్సింగ్‌రావు మరణం మాదిగలకు తీవ్రలోటని అరుంధతీయ బంధు సేవా మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యేంద్రకృష్ణ అన్నారు. సోమవారం సీతాఫల్‌మండి శ్మశానవాటికలో నర్సింగ్‌రావు అంత్యక్రియలు జరిగాయి.

కళలతో మానసిక ప్రశాంతత

● రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ

అమీర్‌పేట్, జనవరి 6: కాండం, ఆకులు, పూలను మనసుకు హత్తుకునలా అందంగా అమర్చడం ఇకెబనాలో మాత్రమే చూడగలమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఇకెబనా ఇంటర్నేషనల్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో అమీర్‌పేట్‌లోని హోటల్ మారీగోల్డ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన వార్షిక పూల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. 27 మంది ఇకెబనా సొసైటీ సభ్యులు 'ఇకు-బనా' పేరుతో 36 రకాల పూల మొక్కలు అమర్చిన తీరును గవర్నర్ ఆసక్తిగా తిలకించారు. మహిళలు తమకు ఆసక్తి, అభిరుచికి అనుగుణంగా సేకరించిన పువ్వులు, ఆకులు, పండ్ల అమరికతో కొత్త కళారూపాలను సృష్టించడం అభినందనీయన్నారు. క్రిశాంథియమ్ పూలు, ఫాయిలేజ్, పండ్ల రకాలను వినియోగిస్తూ రూపొందించిన మొక్కలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సొసైటీ హైదరాబాద్ చాప్టర్ పూర్వ అధ్యక్షురాలు రెమాని నంబియార్ స్మారకార్థం ప్రతియేటా జనవరి 6న ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షురాలు ఎ.వినీతకుమార్ తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షురాలు సుకన్యరెడ్డి, ఉషాభాగ్య, కార్యదర్శి హేమ పాట్కర్, కోశాధికారి మీనాక్షి సుజనాని తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన్ ఉత్సవ్‌లో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ


ఇకెబనా ప్రదర్శనను ప్రారంభిస్తున్న గవర్నర్

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

బొల్లారం, జనవరి 6: సేంద్రియ వ్యవసాయం, భూసంస్కరణ, పర్యావరణ పరిరక్షణపై వివిధ ప్రదర్శనలను ప్రోత్సహించాలని గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ అన్నారు. ఉద్యాన్ ఉత్సవ్‌లో భాగంగా సోమవారం బొల్లారం రాష్ట్రపతి నిలయాన్ని గవర్నర్ సందర్శించారు. ఆయనకు సాంస్కృతిక ప్రదర్శనలతో స్వాగతం పలికారు. భారతీయ మొక్కల నర్సరీలు, పర్యావరణ మొక్కల అనుకూల ఉత్పత్తుల ప్రదర్శనలను సందర్శించారు. వివిధ రాష్ట్రాల సంప్రదాయ కళలతో ఆకట్టుకుంటున్న సాంస్కృతిక నృత్యాలను తిలకించి అభినందించారు. కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ జోన్‌లో భాగంగా సందర్శకులకు మొక్క ఆధారిత, స్థిరమైన వ్యవసాయ, పర్యావరణ సంరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. సోమవారం సుమారు 8500 మంది రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించినట్లు అధికారి రజనిప్రియ తెలిపారు.

ఫార్మా డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఫార్మా డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, తదితరులు

సికింద్రాబాద్, జనవరి 6: నగరానికి చెందిన విబ్సన్ ఫార్మా నూతన డైరీని సోమవారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగులకు ప్రయోజనం కలిగేలా ఫార్మా కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. సంస్థ చైర్మన్ అండ్ సీఎండీ సుంకు రామచందర్ మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో వివిధ సేవలు అందిస్తున్నామని తెలిపారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అమీర్‌పేట్ బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి మధుసూదన్‌రావు, సర్దార్ కుల్వంత్‌సింగ్, షాబాద్ శ్రీనివాస్‌రావు, కాసాని ప్రకాశ్‌గౌడ్ తదితరులు. – అమీర్‌పేట్

వైకుంఠ ఏకాదశి వేడుకల ఆహ్వానం

ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానం పలుకుతున్న వివిధ ఆలయాల నిర్వాహకులు

బేగంపేట్ జనవరి 6: ఈనెల 10న నిర్వహించే వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పలు ఆలయాల నుంచి ఆహ్వానాలు అందాయి. సోమవారం అమీర్‌పేట్ డివిజన్ ఎస్ఆర్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయం, బాపూనగర్‌లోని వీరహనుమాన్ ఆలయ ఈవో నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు ఆహ్వానం అందజేశారు. వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బొద్దు కుమార్, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌గౌడ్, అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు ఉన్నారు. నామాలగుండు వేంకటేశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలకు రావాలని ఆలయ చైర్మన్ నోమల ప్రకాశ్ ఆహ్వానాన్ని అందించారు.

సేవలు అభినందనీయం

బేగంపేట్: అయ్యప్ప స్వాములకు అందిస్తున్న సేవలు అభినందనీయమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని మంజు థియేటర్ వద్ద అవుల మందకు చెందిన శ్రీధర్మశాస్త్ర భక్త బృందం అధ్వర్యంలో శబరిమలలో నిర్వహించే అన్నప్రసాద వితరణ కోసం సరుకుల వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నిర్వాహకులను ప్రశంసించారు. మాజీ కార్పొరేటర్ అత్తెల్లి మల్లికార్జునగౌడ్, అరుణ, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిషోర్‌కుమార్, ఆంజనేయులు, భక్త బృందం సభ్యులు వెంకటేశ్, నరేష్, చందా శ్రీను, సంజయ్, మణికంఠ, లలితప్రసాద్, మహేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకు కేసులు

చిక్కడపల్లి, జనవరి 6: ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ ఆరోపించారు. సోమవారం గాంధీనగర్‌లో బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాలకు అన్యాయం చేసిందన్నారు. హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన విమర్శించారు. రైతు భరోసా ఎకరానికి 15వేలు అని చెప్పి 12వేలకు కుదించి రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. హామీలు అమలు చేయకుండా రేవంత్‌రెడ్డి సర్కారు మైండ్ డైవర్స్‌కు తెరలేపిందని మండిపడ్డారు. కేటీఆర్ ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించడంతో ఆయనపై అక్రమ కేసులు పెడుతున్నారని వివరించారు. సర్కారు నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో తగిన విధంగా గుణపాఠం చెబుతారని అన్నారు. సమావేశంలో గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, సీనియర్ నాయకుడు ముఠానరేశ్, శ్రీనివాస్‌గుప్తా, గడ్డమీది శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, శ్రీకాంత్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో సనత్‌నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఈనెల 8 వరకు పోటీలు జరుగనున్నాయి. పోటీల్లో పాల్గొనేందుకు పేర్లను నమోదు చేసుకున్న మహిళలు ఎక్కడికక్కడ తమ ఇళ్ల ఎదుట ముగ్గులు వేయాలిజ సమాఖ్య న్యాయ నిర్ణేతలు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పరిశీలిస్తారు. 9న బహుమతుల ప్రధానం జరుగుతుందని సమాఖ్య అధ్యక్షుడు వెల్లాల రామ్మోహన్ తెలిపారు. పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ.2.5 వేల ఖరీదు చేసే పట్టుచీర, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి కూడా బహుమతులు అందజేస్తారని తెలిపారు.
– అమీర్‌పేట్, జనవరి 6:

ఓయూజేఏసీ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ.కాశిం, ఓయూ ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 6: ఓయూజేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను సోమవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశిం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఓయూ విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకుని ఉన్నత స్థానాన్ని చేరుకుని తమ తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓయూ ఉద్యోగ సంఘాల నాయకులు శంకరయ్య, నరేశ్, శివశంకర్, చంద్రశేఖర్, ముక్క రమేశ్, చరణ్, ఉమేశ్, నవీన్, రాజేందర్, మహేశ్, ప్రశాంత్, రాము, అజిత్, అరుణ్, లక్ష్మి, శ్రీలత, శ్రీవల్లి, దీక్షిత, ప్రశాంత్, శ్రీనివాస్, రవి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ముషీరాబాద్: ముషీరాబాద్ రెడియంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సయ్యద్ హమ్మదుల్లా భక్తియారి, బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, ఎండీ ఖదీర్, జావేద్‌ఖాన్, జి.రాజు, బి.శ్రీనివాస్ రెడ్డి, మోహిన్, దీన్‌దయాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి అబాకస్-వేదిక్‌మ్యాథ్స్ పోటీలు

సిటీబ్యూరో, జనవరి 6 (నమస్తే తెలంగాణ): విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఓయిన్‌పల్లిలోని హైటెక్‌మోడర్న్ హైస్కూల్‌లో జల్లాస్థాయి అబాకస్-వేదిక్‌మ్యాథ్స్ పోటీలు సోమవారం విజయవంతంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి 600 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 36మంది విజేతలుగా నిలిచారు. వీరు ఫిబ్రవరి 2న జరిగే స్టేట్‌లెవల్ కాంపిటీషన్‌లో పాల్గొంటారని విశ్వం ఎడ్యుటెక్ జోనల్ మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ పిల్లల్లో గణిత మంటే ఉన్న భయం పోగొట్టడానికి పోటీలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో విశ్వం టీమ్ సికింద్రాబాద్ జోనల్ మేనేజర్ రాజ్‌కుమార్‌రెడ్డి, హైదరాబాద్ జోనల్ మేనేజర్ రాకేశ్‌రెడ్డి, శ్రీధర్, వెంకట్, మహేశ్, జీవన్‌రెడ్డి, సతీష్, సెల్వకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంటలు రాజేసిన వంటలు

ఖైరతాబాద్, జనవరి 6: వంటలు వండుతుండగా ఓ రెస్టారెంట్‌లో మంట లు చెలరేగాయి. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారంగ్రీన్ ల్యాండ్స్ వద్ద ఉన్న వైట్ హౌస్ భవనంలో మధూస్ కిచెన్ పేరుతో రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. సోమవారం వంటలు చేస్తుండగా, ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి అందులోని సామగ్రి దగ్ధమైంది. పోలీసులకు సమాచారం అందించగా, అగ్ని మాపక వాహనాన్ని తెప్పించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభం

సికింద్రాబాద్, జనవరి 6: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నేడు మంగళవారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ప్రారంభిస్తారని కార్పొరేటర్ హేమ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో సీసీరోడ్డు నిర్మాణ పనులను, మహ్మద్‌గూడలోని (గ్రీన్ కార్నర్ లైన్ దగ్గర) సీవరేజీ లైన్ పనులను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ప్రారంభిస్తారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్పొరేటర్ హేమ కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, జనవరి 6: టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ ఛే నంబర్, జిందాతిలిస్మాత్, సాయిమధురానగర్, పటేల్‌నగర్ ఫీడర్‌ల పరిధిలో మంగళవారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ జి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఛే నంబర్ ఫీడర్ పరిధిలోని గోల్నాక చర్చి, అశోక్‌నగర్, తిలక్‌నగర్, ఛే నంబర్ వెజిటేబుల్ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల వరకు జిందాతిలిస్మాత్ ఫీడర్ పరిధిలోని జిందాతిలిస్మాత్, శంకర్‌నగర్, దుర్గానగర్, అన్నపూర్ణనగర్ పరిసర పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాయి మధురానగర్ ఫీడర్ పరిధిలోని బతకుమ్మకుంట, సాయి మధురానగర్, పోచమ్మబస్తీ, చెంచుబస్తీ పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పటేల్‌నగర్ ఫీడర్ పరిధిలోని క్రిష్ణనగర్, పటేల్‌నగర్, అంబేద్కర్‌నగర్, ఆజాద్‌నగర్, వడ్డెరబస్తీ పరిసరాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

లష్కర్‌లో పరిధిలో..

బేగంపేట్: విద్యుత్ లైన్లలో తలెత్తిన సాంకేతిక లోపాలు, ట్రిమ్మింగ్ కారణంగా మోండా మార్కెట్ సబ్‌స్టేషన్ పరిధిలోని వివి ప్రాంతాల్లో నిర్దేశించిన సమయాల్లో నేడు (మంగళవారం) విద్యుత్ అంతరా యం ఉంటుందని ప్యారడైజ్ విద్యుత్ శాఖ ఏడీఈ అధికారులు తెలిపారు. లాలాగూడ సబ్‌స్టేషన్ దాజయపురి ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యా హ్నం 1గంట వరకు విజయపురి, చిల్డ్రన్స్ పార్కు రోడ్డు, ఓయూ క్వార్టర్స్, వాటర్ వర్క్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారు. కేవీ లాలాపేట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినోభానగర్, ఇందిరానగర్, లాలాపేట్, గణేశ్ టెంపుల్, ఇసుకబాయి ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

హామీల అమలు కోసం 20న నిరసన

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ

చిక్కడపల్లి, జనవరి 6: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈనెల 20న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరసన చేపట్టనున్నట్లు కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ తెలిపారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచం 10వేల మందికే ఇచ్చారని, అందరికీ ఇవ్వాలన్నారు. ఎక్స్‌గ్రేషియా ఏడాదైనా ఇవ్వలేదని మండిపడ్డారు. నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్‌ను టాడి కార్పొరేషన్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమండ్ల పరిష్కారం కోసం 20న చెప్పట్టే నిరసనకు పెద్ద సంఖ్యలో కల్లుగీత కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వి.వెంకట్ నర్సయ్య, పి.అచ్చాలు, వెంకట మల్లయ్య, గౌని వెంకన్న, సీతారాములు, రమేశ్‌గౌడ్, గోపి, అరుణ్, అంజిబాబు, భిక్షం, యెంకన్న పాల్గొన్నారు.

కుమ్మరులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: జాతీయ స్థాయిలో కుమ్మరులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని అఖిల భారతీయ ప్రజాపతి మహాసంఘ్ డిమాండ్ చేసింది. పలువురు నాయకులు ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుమ్మరులను ప్రజాపతిగా పిలుస్తారని గుర్తు చేశారు. కుమ్మరులను బీసీల లిస్టులో చేర్చాలని, దీనిపై పార్లమెంటులో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాసంఘ్ నాయకులు మిరుదొడ్డి శివానంద్, జైవీరశంకర్, మల్లికంటి వీరన్న, కాకులారం హనుమంత్, మిట్టలాల్, కొల్లంపల్లి స్వామి పాల్గొన్నారు.

తారా చిల్డ్రన్ హోమ్ వార్షికోత్సవం

బొల్లారం, జనవరి 6: అనాథ పిల్లలను చేరదీసి ఉన్నత విద్యను అభ్యసించేలా కృషి చేయడమే తమ లక్ష్యమని తారా ఫౌండర్ వ్యవస్థాపకుడు జోస్ మాథ్యూ అన్నారు. న్యూబోయిన్‌పల్లిలోని తారా చిల్డ్రన్ హోమ్ 24వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిది నబీ హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం నబీ మాట్లాడుతూ విద్యతో పాటు, క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించడాన్ని అభినందించారు. కార్యక్రమంలో దూసిరేవి, కార్తీక్, వరసాల, పద్మ, కుమార్, రాజు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుడు శ్రీకాంత్‌కు అంబేద్కర్ నేషనల్ అవార్డు

డాక్టర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందుకుంటున్న ధర్మారపు శ్రీకాంత్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 6: విద్యార్థి నాయకుడు ధర్మారపు శ్రీకాంత్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు వరించింది. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ 8వ తెలంగాణ రాష్ట్ర సదస్సులో శ్రీకాంత్ ఈ అవార్డును అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.

మృతదేహం లభ్యం

మైలార్‌దేవ్‌పల్లి: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దుర్గానగర్ బస్ స్టాండ్ ప్రాంతంలో వ్యక్తి పడి ఉన్నట్లు సమాచారం అందింది. 55-60 ఏండ్ల వ్యక్తి చనిపోయి ఉన్నట్లు గుర్తించారు. స్థానికంగా భిక్షాటన చేస్తూ జీవిస్తుంటాడని అనారోగ్యంతో మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

బన్సీలాల్‌పేట్, జనవరి 6: ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని సనత్‌నగర్ నియోజకవర్గ మాదిగ హక్కుల, అభివృద్ధి ఐక్యత జేఏసీ కమిటీ డిమాండ్ చేసింది. భోలక్‌పూర్‌లోని ఎవర్‌గ్రీన్ కమ్యూనిటీ హాలులో బీఆర్ఎస్ నాయకుడు ఏసూరి మహేశ్ ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, ఎన్‌వై అశోక్, ఎమ్మార్పీఎస్ దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ రాగటి సత్యం, జర్నలిస్టులు చంద్రశేఖర్, మహేందర్, జేఏసీ నాయకులు కేఎం కృష్ణ, డాక్టర్ శివకుమార్‌లాల్, న్యాయవాది మల్లికార్జున్, కె.లక్ష్మిపతి, సతీశ్ మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వర్గీకరణ అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. మందకృష్ణ ఆధ్వర్యంలో జరుగబోయే 'లక్ష డప్పులు-వేల గొంతులు' సభను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాంబాబు, రవీందర్, శంకర్, మహేశ్, భరత్‌భూషణ్, నాగలక్ష్మి, శాంతికుమార్, దేవేందర్, రాజు, విజయ్‌శంకర్, మల్లేశ్, ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

చిక్కడపల్లి, జనవరి 6: సుందరయ్య పార్క్ అభివృద్ధి, వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన అధ్యక్షుడు పీవీ నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం బ